


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

19 శనివారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## ఎస్ఎస్ స్కూల్ విద్యార్థిని సహస్రకు జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక




**నల్గొండ- సెప్టెంబర్ 18 (సత్యనిష్ట)**

ఎల్బీనగర్ స్టేడియంలో సెప్టెంబర్ 6వ తేదీన, నిర్వహించిన జూనియర్ స్టేట్ లెవెల్ త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఎస్ఎస్ స్కూల్ విద్యార్థిని సహస్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించిన సహస్ర, రాబోయే 36వ జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ 36వ జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ జిల్లాలో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న సహస్రకు పాఠశాల యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా త్రోబాల్ ప్రెసిడెంట్ వరప్రసాద్, ఎస్ఎస్ స్కూల్ కరస్పాండెంట్ సత్య శ్రీ, ఎస్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పీటీ ఎండి అక్బర్ తదితరులు సహస్రను అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, నల్గొండ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో విద్యతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో ఎస్ఎస్ స్కూల్ ఎల్లప్పుడూ ముందుంటుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. సహస్ర జాతీయ స్థాయిలో విజయం సాధించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడే కోదాడలో మెగా జాబ్ మేళా

- **ఎమ్మెల్యే పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్ పవార్**





**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)**

కోదాడ సీసీ రెడ్డి కాన్వెంట్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ సంబంధిత స్టాల్స్ ను పరిశీలించి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, అవసరమైతే రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, కంపెనీల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు అలాగే వివిఐపి, జాబ్ మేళా కు హాజరయ్యే వాహనాలు, అధికారుల వాహనాలకు పార్కింగ్, తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాల పై సూచనలు చేశారు. జాబు మేళాకు వచ్చే యువతకు వారి పక్కన వచ్చే తల్లిదండ్రులకు భోజన వసతుల తో పాటు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటుచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వర్షాలు పడే అవకాశాలు ఉన్నందువలన అవసరమైన చోట వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయాలని, జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున శాఖల వారీగా అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతయుతంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోని జాబ్ మేళాను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ, హుజుర్నగర్ ఆర్డిఓ లు సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో మెగా జాబ్ మేళాకు ఆర్థిక సహాయం-అంజని సిమెంట్

- **మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ రాజు, హెచ్ఆర్ శ్రీమన్నారాయణ**



**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)**

మెగా జాబ్ మేళాకు అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ రూ.5 లక్షల ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు సూర్యాపేట జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ (ఏపీసీఎల్) తన వంతు సహాయాన్ని అందించింది. అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వెంకట్ రాజు నాయకత్వంలో కంపెనీ యాజమాన్యం రూ.5,00,000/- ఐదు లక్షల రూపాయలను మెగా జాబ్ మేళా స్పాన్సర్‌షిప్‌గా అందించింది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారి భవిష్యత్తుకు తోడ్పడటం, సమాజ అభివృద్ధికి సహకరించడం పట్ల అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కంపెనీ యాజమాన్యం తెలిపింది. ఈ మెగా జాబ్ మేళా ద్వారా స్థానికంగా ఉన్న అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించి, వారి ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది.యువత అభ్యున్నతి, ఉపాధి కల్పన మరియు సమాజ సంక్షేమం కోసం అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ తన సహకారాన్ని కొనసాగిస్తుందని కంపెనీ యాజమాన్యం హెచ్ఆర్ శ్రీమన్నారాయణ, గోపాలకృష్ణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ గణేష్ విగ్రహం వద్ద ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం



**నల్లగొండ-సెప్టెంబర్ 18(సత్య నిష్ట):** నల్లగొండ జిల్లా కేంద్రంలో శ్రీనగర్ కాలనీ 19వ డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పానగల్ రోడ్డు శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 8లో నెలకొల్పిన గణేష్ మండపంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లెల వెంకట్ రెడ్డి ,తూడి జనార్దన్ ,పెసరకాయల నర్సిరెడ్డి ,భూపతి రమేష్ గౌడ్ ,లగిశెట్టి రమేష్, యలాగబోయిన నాగరాజు మదగోని రామకృష్ణ , వెనెపల్లి సిద్దు ,భూపతి శశి చరణ్ వీనపల్లి కార్తీక్ ,యమగాని గణేష్ , మంద్ర సైదులు కొండ నర్సింహా స్వామి , మందడి నవీన్ ,వేనేపల్లి మోహన్ రావు పల్లగోర్ల మహేందర్, ఊట్కూర్ ఉపేందర్, ఎరుకల సత్యనారాయణ రూపాని శ్రవణ్ కుమార్ వీరి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుంది. 9 రోజులు ఉదయం సాయంత్రం గణనాథుకి ఘనంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది ప్రతిరోజు పిల్లలు మహిళలు కోలాటాలు డాన్సులు ఉత్సవ ఫలితంగా గణనాథ కులమత బేధాలు లేకుండా అందరూ ఆనందోత్సవాల మధ్యన గణపతి సేవలో మునిగి తేలుతున్నారు. ఈరోజు జరిగిన కుంకుమ పూజ కార్యక్రమంలో జిల్లెల మంజుల, తూడి నీరజ భూపతి రేణుక, పెసరకాయల పారిజాత, లగిశెట్టి రాధా ,మాధగోని శిరీష, యలగబోయిన నవ్య ,పూర్ణిమ ,మమత, ముందడి అనిత, వెనెపల్లి సునిత, సరళ మాంద్ర శైలజ, ఎరుకల సబిత, ప్రేమలత, కస్పరాజు రాధిక, రేణుక, వేముల సుధా, నాంపల్లి సంతోషి, గుడల లక్ష్మి బొబ్బల ఇందు,నిర్మల లింగమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ వారోత్సవాల ముగింపు



**కోదాడ - సెప్టెంబర్ 18 (సత్యనిష్ఠ)** భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన గట్టు గోపాలకృష్ణయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం రోజు కరివిరాల గ్రామంలో తెలంగాణ పోరాటం యోధుడు కామ్రేడ్ గట్టు గోపాలకృష్ణయ్య స్తూపం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగర వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడు తూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విజ్ఞప్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన గట్టు గోపాల కృష్ణయ్య ప్రాణాలు అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు, మా జే వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్. రైతు సంఘం నాయకులు ఎస్కే మస్తాన్, కార్మిక సంఘం నాయకులు పుచ్చ అంజయ్య, రైతు గార్లపాటి వెంక రెడ్డి, సర్దార్ హుస్సేన్, యువజన నాయకుడు రణబోతు సతీష్ రెడ్డి, శాఖ కార్యదర్శి కేస గాని భద్రయ్య, మిడిదొడ్డి నాగయ్య, మద్రిపల్లి పాపయ్య.తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతి యువకుల్లారా కోదాడకు కదలిరండి

- **మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**కోదాడ - సెప్టెంబర్ 18 (సత్యనిష్ఠ)** సూర్యాపేట జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల చొరవతో మెగా జాబ్ మేళాలో 300 ప్రముఖ కంపెనీలు కోదాడ పట్టణానికి విచ్చేస్తున్నాయని. చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ అన్నారు. నేడు కోదాడ లోని సిసి రెడ్డి స్కూల్ నందు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆధ్వర్యంలో నిరుద్యోగుల కొరకు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కోసం నడిగూడెం గ్రామ మరియు మండల, కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గల తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు కోదాడ కు తరలి వచ్చి ఈ మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని వేపూరి తిరుపతమ్మ సుధీర్ నిరుద్యోగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తో జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార కార్యక్రమం లో నిర్వహించి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ వట్టి కాగితాలతో పొట్ట చేత పట్టుకొని ఉద్యోగాల కోసం లక్షల



రూపాయలు అప్పు చేసి కిరాయి ఇళ్లల్లో హాస్టల్లో ఉంటూ రాత్రి పగలు కష్టపడి చదువుతూ ఒక వైపు ఆకలి చంపుకొని బిస్కెట్లు, టీలతో ఉద్యోగం కోసం ఉద్యోగాలు లేక ఉపాధి కోసం ప్రైవేటు ఉద్యోగల కోసం హైదరాబాద్, విజయవాడ, కోదాడ, సూర్యా పేట, ఖమ్మం ఇతర పట్టణాలలో ఉంటున్న నిరుద్యోగ యువత, యువకులు ఇది మంచి అవకాశం అన్నారు. గత 32 సంవత్సరాలు గా ఈ ప్రాంతం కోసం వారి జీవితాల ను త్యాగం చేసి ఈ ప్రాంతాల భావితరాల కోసం ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం, విద్యాలయాలు, తాగునీరు, సాగునీరు లు హాస్పటల్లో రోడ్లు, ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కు లక్షల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూనే మరో వైపు ఈ ప్రాతం లో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారాని కై సుమారు 300 ప్రముఖ కంపెనీలు తో మాట్లాడి ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమం లో పదో తరగతి నుండి ఉన్నత చదువు చదివిన నిరుద్యోగ యువకులు పాల్గొని ఉద్యోగులను పొంది జీవితాలకు బంగారు బాటలు వేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డి విజయ్ నాయక్, ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డ్ మెంబర్ దున్న శ్రీకాంత్, కాసానిమాధవి గోపి. ఉపాధ్యాయులు శ్రీధర్, ఈశ్వర్, శ్రీనివాస్, వెంకన్న, నాగరాజు, ఉపేందర్, ధనుజయ్, మహేష్, కృష్ణ, శ్రీనివాస్, నాగరాజు, సైలెజ, హేమలత, నాగరాణి, నగేష్, ఉపేందర్ నాయకులు పల్లపు గోపాల్, శ్రీను, వినోద్, సన్నీ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలి

**ఐద్వా కమిటీ సభ్యురాలు సున్నం భద్రమ్మ**



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్న మట్ట పల్లి గ్రామంలో కారం శాంతమ్మ, రేవు లక్ష్మి ల అధ్యక్షతన సమావేశం ఏర్పటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల కమిటీ సభ్యురాలు సున్నం భద్రమ్మ మాట్లడుతూ నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని శనివారం ఉదయం 11 గంటలకు రేఖపల్లి ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముట్టడికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కె. బాయమ్మ, జి. అరుణ, కె.విజయభారతి,పండా భద్రమ్మ జారే చిన్నమ్మ సుబ్బలక్ష్మి పండా శాంత తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ పై అమర ప్రసాద్ రాసిన పుస్తకాన్ని నిషేధించాలి

- **టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోసంగి శ్రీను**



**నల్లగొండ-- సెప్టెంబర్ 18 ( సత్య నిష్ట)**

తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోసంగి శీను మాదిగ. శుక్రవారం డీఈవో ఆఫీస్ ఎదురుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన భారత రాజ్యాంగ శిల్ప భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అబూత కల్పనాలతో అసత్య ప్రచారాలు చేస్తూ రాసిన పుస్తకాన్ని తక్షణమే నిషేధించాలని అమర ప్రసాద్ అలియాస్ ఎన్ ప్రసాద్ రాసిన పుస్తకాన్ని విడుదలను అడ్డుకోవడం పాటు ఇప్పటికి ప్రింట్ అయినా కాఫీలాన్నిటిని వెంటనే సీజ్ చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గౌరవాన్ని భంగం కలిగేలా హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని నిరాశన చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కేవీపీ అధ్యక్షుడు పాలడుగు నాగార్జున మాల మహానాడు అధ్యక్షుడు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో ఎంసీఏ మెన్స్ వేర్ ప్రారంభం

- **పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
- **నిర్వాహకులు పుల్లెంల బాలకృష్ణ గౌడ్**



**నల్లగొండ-సెప్టెంబర్ 18 ( మనం న్యూస్ )**

నల్లగొండ నగరంలోని మిర్యాలగూడ రోడ్ కలెక్టరేట్ సమీపంలో శుక్రవారం ఎంసీఏ మెన్స్ వేర్ వస్త్రా దుకాణం ప్రారంభమైంది. ఈ సందర్భంగా దుకాణ యజమాని పుల్లెంల బాలకృష్ణ మాట్లాడుతూ తమ షాపులో ట్రెండుకు తగిన విధంగా యువతీ యువకులకు మోడల్ డ్రెస్సులు లభించనున్నట్లు స్పష్టం చేశారు నగర ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ వస్త్ర దుకాణాన్ని సందర్శించి నాణ్యమైన డ్రస్సులను కొనుగోలు చేయాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యుగేందర్, సందీప్, సతీష్,మల్లేష్, చందు, గిరి, విగ్నేష్ ,నవీన్, ప్రసాద్, మహేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ

- మెగా ఉద్యోగ మేళాకు పటిష్ట పోలీసు బందోబస్తు.
- బందోబస్తు విధులకు 600 మంది పోలీస్.
- ఉద్యోగ మేళా కు హాజరైయ్యే యువతకు పూర్తి రక్షణ కల్పిస్తాం.
- వాహనాలు నిలుపుకోవడానికి 8 పార్కింగ్ ప్రదేశాలు.
- 5 రిజిస్ట్రేషన్ కేంద్రాలు.
- మేళా ప్రాంగణంలో పోలీస్ హెల్ప్ డెస్క్ లు.
- కోదాడ పట్టణంలో సాధారణ ట్రాఫిక్ ఆంక్షలు.
- ఖమ్మం క్రాస్ రోడ్ నుండి వాహనాలకు అనుమతి లేదు.
- ఉద్యోగ మేళా కు వచ్చే వాహనాలు జాతీయ రహదారిపై దుర్గాపుర్ క్రాస్ రోడ్డు నుండి ప్రాంగణానికి రావొచ్చు.
- ఎస్పీ నరసింహా ఐపీఎస్.



**కోదాడ – సెప్టెంబర్ 18 (సత్యనిష్ట)** కోదాడ పట్టణం లోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ కాన్వెంట్ విద్యాలయం లో ప్రభుత్వం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాకు పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా బందో బస్తు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు భద్రతా ఏర్పాట్లను ఎస్పి పరిశీలించారు. వాహనాల మార్గాలను, పార్కింగ్ స్థలాలను, ఉద్యోగ మేళా ప్రాంగణాన్ని పరిశీలించారు. పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామనీ, 600 మంది పోలీసులు బందో బస్తు విధులు నిర్వహిస్తారనీ అన్నారు. ఉద్యోగ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పూర్తి రక్షణ కల్పించే లా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బందో బస్తు విధుల్లో సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన సుమారు 600 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటారని చెప్పారు. బందో బస్తు లో ఒక ఎస్పీ, ఒక అదనపు ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 45 మంది ఎస్ఐలు సహా 600 మంది పోలీస్ సిబ్బంది కలిసి విధులు నిర్వహిస్తారని తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటి కప్పుడు బందో బస్తు, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్ల ను నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగ మేళా కు హాజరయ్యే వారి వాహనాల కోసం 8 ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అభ్యర్థులు వేచి ఉండడానికి 5 రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రాంగణంలో పోలీస్ హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశాము అన్నారు. వాహనాల మార్గాల్లో మార్పులు.. ఉద్యోగ మేళాకు వచ్చే వాహనాలు ఖమ్మం క్రాస్ రోడ్డు నుంచి ఉద్యోగ మేళా ప్రాంగణం వైపు రావడానికి అనుమతి లేదు. ఉద్యోగ మేళాకు వచ్చే వారు, వారి వాహనాలను జాతీయ రహదారి మీదుగా వచ్చి దుర్గాపురం ఎక్స్ రోడ్డు నుంచి కోదాడ పట్టణంలోకి ప్రవేశించే మార్గాన్ని వినియోగించాలని సూచించారు. ఉద్యోగ మేళాకు వచ్చే వాహనాలను పోలీస్ సిబ్బంది సూచించే నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలుపు కోవాలని, అక్కడి నుంచి ఉద్యోగ మేళా ప్రాంగణానికి చేరుకోవాలని తెలిపారు. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించ వద్దని సూచించారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు.. ఉద్యోగ మేళా కారణంగా కోదాడ పట్టణం లోని సాధారణ పౌరుల దిన చర్య కు ఇబ్బందులు కలగ కుండా అవసర మైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి నట్లు ఎస్పీ తెలిపారు. పట్టణ ప్రజలు తమ సాధారణ కార్యక్రమాల ను యథావిధిగా నిర్వహించు కోవచ్చని చెప్పారు. ఉద్యోగ మేళా కు వచ్చే యువతీ యువకులు పోలీస్ సిబ్బంది సూచనలను పాటించి, ట్రాఫిక్ నియంత్రణ కు సహక రించాలని ఎస్పీ కోరారు. ఉద్యోగ అవకాశాల ను సద్వినియోగం చేసు కునేందుకు యువత ఎలాంటి ఆందోళన కు గురి కాకుండా మేళాకు హాజరు కావాలని, వారి భద్రతకు పోలీస్ శాఖ పూర్తి రక్షణ కల్పిస్తుందని ఎస్పీ నరసింహా ఐపీఎస్ స్పష్టం చేశారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద, లక్ష్మి టీవీఎస్ స్పేర్ పార్ట్స్ షాప్ ప్రక్కన, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు, ఆర్డీవో ఆఫీస్ వెనకాల జయ స్కూల్ నందు, న్యూ విజన్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, డేగ బాబు ఫంక్షన్ హాల్, రంగారావు ఫంక్షన్ హాల్. సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ. ఉద్యోగ మేళా ప్రాంగణంలో భద్రత పర్యవేక్షణకు 30 సీసీ కెమెరాలు ఎర్పాటు చేసి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అను సందానం చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఉద్యోగ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసు కోవాలి. తమ అర్హతలకు అను గుణంగా అందుబాటు లో ఉన్న ఉద్యోగ అవకాశాల ను వినియోగించు కుని తమ భవిష్యత్తు కు మంచి పునాది వేసు కోవాలి. మీ భద్రత కోసం పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉంది. మీరు ఉద్యోగ మేళా కు ధైర్యంగా రండి, పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుంది. విధులు నిర్వహణ పై సిబ్బంది బ్రీఫింగ్. ఉద్యోగ మేళా లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులు విజయ వంతంగా పూర్తి చేయాలని అన్నారు. వచ్చే అభ్యర్థుల కు మార్గ నిర్ధేషకులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్పి వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రవి, స్థానిక ఇన్స్పెక్టర్ శివ శంకర్, ఎస్ఐ లు సిబ్బంది ఉన్నారు.

# నేడే కోదాడలో జాబ్ మేళా

- యాతాకుల జ్యోతి మధుబాబు. మాజీ ఎంపీపీ నడిగూడెం
- దున్న శ్రీనివాస్ నడిగూడెం సర్పంచ్

**కోదాడ – సెప్టెంబర్ 18 (సత్యన్నిష్ట)** కోదాడ లో నేడు 19వ తారీఖు న నిర్వ హించే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసు కోవాలని నడిగూడెం మాజీ ఎంపీపీ వేతకుల జ్యోతి మధుబాబు నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాసులు, వేరు, వేరు ప్రకటనలలో వారు మాట్లాడుతూ మన నియోజకవర్గం లో ఇటు వంటి మహత్తర అవకాశాన్ని కోదాడ నియోజకవర్గం లో నిర్వహించటం నిరుద్యోగుల పాలిటి ఓ వరం అని ఈ అవకాశాన్ని కల్పించిన గౌరవ కోదాడ శాసనసభ్యులు నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యము లో దాదాపు 300 కంపెనీలు అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి కోదాడ సిసిరెడ్డి కాన్వెంట్ నందు నేడు19వ తారీఖు న నిర్వ హిస్తున్నందున ఈ మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువకులు



అందరూ సద్విని యోగం చేసు కోవాలని అన్నారు, ఆన్లైన్ నందు రిజిస్టర్ చేసుకున్న నిరుద్యోగు లు అందరూ 19 వ తారీఖు నాడు ఇంటర్వ్యూలకు సకాలం లో చేరు కోవాలని కోరారు, ఉద్యోగం కోసం కంపెనీల చుట్టూ తిరిగే పరిస్థితి నుండి కంపెనీలనే నిరుద్యోగుల వరకు తీసు కొస్తున్నటు వంటి పద్మావతి రెడ్డి, ఉత్తమకుమార్ రెడ్డి కృషి అభినంద నీయమని వారు ఈ ప్రాంత ప్రజల పాలిట ఆపద్బాంధవులుగా చరిత్ర లో నిలిచి పోతారని స్కిల్ ఉండి ఎలా ఉద్యోగం సంపాదించా లో అర్థం కాని యువకుల కు వారి చెంతకి కంపెనీలు రావడం చరిత్ర లో అద్భుత మైనదని గత సంవత్సరం హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు దొరికాయని నేడు నిర్వహించ బోయే మెగా జాబ్ మేళా నందు



అన్ని వసతుల తో ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఈ అవకాశాన్ని అంది పుచ్చు కొని వేల మందికి అవకాశాల కు ఉపాధి ఉద్యోగాలు దొరుకు తాయని ఈ ప్రాంత ప్రజల విద్యార్థుల తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం నింపడానికి ఒక గొప్ప వేదిక ను అందిస్తూ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల పాత్రను గౌరవ మంత్రి మరియు శాసన సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు ఈ జిల్లా ప్రజలు తెలుపుతున్నారని అన్నారు.

# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

- మంత్రి కోమటిరెడ్డి బాధ్యత తీసుకోవాలి- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- ఇంటి స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టులకు అండగా ఉంటాం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ- సెప్టెంబర్ 18( మనం ప్రతినిధి)**

నల్లగొండ జిల్లాలో మూడు దశాబ్దాలుగా ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించే బాధ్యతను జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల సాధన కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ప్రారంభమైన రెండు రోజుల రిలే నిరాహార దీక్షలకు ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వర్తిస్తూ, తమ కుటుంబాల్లో ఎన్నో ఇబ్బందులు, ఆర్థిక కష్టాలు, అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పక్కనబెట్టి సమాజం కోసం పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయో చెప్పాలని ప్రశ్నించారు.

హైదరాబాద్ వంటి నగరాల్లో కోట్ల రూపాయల విలువైన భూములను వివిధ పథకాల పేరుతో క్రమబద్ధీకరిస్తున్న ప్రభుత్వం, నల్లగొండ జర్నలిస్టులకు 200 నుంచి 300 గజాల ఇంటి స్థలాలు కేటాయిస్తే ప్రభుత్వానికి ఎలాంటి నష్టం ఉండదన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా నల్లగొండకు ప్రాతినిధ్యం వహిస్తున్న







మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జర్నలిస్టుల సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, గతంలో శాసన మండలిలో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించినట్లుగానే రానున్న మండలి సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.

**జర్నలిస్టుల కోసం మంత్రి కార్యాలయం ముట్టడిస్తాం: నాగం వర్షిత్ రెడ్డి**

దీక్షలకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాడుతామని, అవసరమైతే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం రెండూ జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్ రెడ్డి, యూసుఫ్ బాబు పాల్గొని మాట్లాడారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, నల్లగొండ పార్లమెంట్ టీడీపీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి, నాయకులు తేలు అన్న రవి, బీజేపీ నాయకులు పాలకూరి రవి తదితరులు దీక్షలకు సంఘీభావం తెలిపారు.

ఈ దీక్షా కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, జక్కుల పరమేష్, ఎస్.కే. సలీం, దోటి శ్రీనివాస్, జిల్లా యాదయ్య, అశోక్, మదనాచారి, కత్తుల యాదగిరి, వంగాల శ్రీనివాసరెడ్డి, చింత యాదగిరి, ఎండి సయ్యద్, శ్రీరామోజు కనకాచారి, రమేష్, కంచనపల్లి చంద్రశేఖర్, చెనగోని గిరిప్రసాద్, మేకల వెంకట్ రెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి వినోద్, మధు, సైదాచారి, లింగయ్య, సుధాకర్, స్రవంతి, మాధురి, వెంకన్న, గుండాల యాదగిరి, ఈశ్వర్, ప్రవీణ్, సూరారపు రాంప్రసాద్, ఉపేందర్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీను, నగర భాస్కర్, కంది సూర్యనారాయణ, స్వామి, ఎండి ఖయ్యూం, సోమచంద్రశేఖర్, తాడికొండ సత్తిరెడ్డి, డి.ఎస్. యాదవ్, తెలుగమల దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు

- ఫలించిన బీఆర్ఎస్ న్యాయపోరాటం
- ఫిరాయింపు రాజకీయాలకు చెంపపెట్టు.. -న్యాయమే గెలిచింది
- రాజ్యాంగం ముందు అహంకారం బద్దలైంది
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ-సెప్టెంబర్ 18 ( సత్య నిష్ఠ)**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయడం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన న్యాయపోరాటానికి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.పార్టీ ఫిరాయింపులపై రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా వ్యవహరించిన



వారికి ఈ తీర్పు ఒక గుణపాఠమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి, అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్లు దాఖలయ్యాయని, స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తదితరులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు.తెలంగాణ హైకోర్టు శుక్రవారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు బలం చేకూర్చిందని రవీంద్ర కుమార్ అన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ఆయన అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు."ప్రజల తీర్పును, పార్టీ గుర్తుపై వచ్చిన విజయాన్ని గౌరవించాలి. పదవుల కోసం పార్టీలు మారడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఫిరాయింపు రాజకీయాలకు ఈ తీర్పు ఒక హెచ్చరిక. న్యాయమే గెలిచింది.. రాజ్యాంగమే నిలిచింది" అని రవీంద్ర కుమార్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ న్యాయపోరాటం భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.